ప్రజాశక్తి
బుధవారం 27 సెప్టెంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పాయకరావుపేటలో మాట్లాడుతున్న లోకనాథం

చైతన్యపూరితం.. ఉక్కు రక్షణ యాత్ర

- ఏడో రోజు జననీరాజనం
- అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో ఎక్కడికక్కడ సాదర స్వాగతం

వార్త 8లో..

అంగన్‌వాడీల నిర్బంధంపై నిరసనలు

వార్త 7లో..

కొండపల్లి సుదర్శనరాజుకు జాషువా పురస్కారం

వార్త 2లో..



కొండచరియలు విరిగిపడ్డ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మనోజ్‌శర్మ, తదితరులు

జోరుగా రైలు మార్గ పునరుద్ధరణ పనులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ ఇటీవల కొండ చరియలు విరిగిపడిన ప్రదేశాన్ని సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు. కోరాపుట్ - కిరండూల్ రైలు మార్గంలో ఉన్న ఆ ప్రదేశంలో మంగళవార ఆయన పర్యటన సాగింది. ఆ సమయానికి కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆయన వెంట డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్, రైల్వే అధికారులు ఉన్నారు.

విద్యుత్ మీటర్లకు ఆధార్ అనుసంధాన చర్యలు ఆపాలి : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ మీటర్లకు ఆధార్ లింక్ పెట్టేందుకు విద్యుత్ వినియోగదారులపై తీవ్ర ఒత్తిడి తెస్తోందని, ఆ చట్ట వ్యతిరేక చర్యను తమ పార్టీ వ్యతిరేకిస్తోందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణం ఈ వినాశకర చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని రోజులుగా ప్రతి ఇంటికీ విద్యుత్ ఉద్యోగులు వెళ్లి ఆధార్ నెంబర్లు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ఆధార్ నెంబర్ ఇవ్వకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని భయపెడుతున్నారన్నారు. వాస్తవంగా ఓటరు కార్డుకు ఆధార్ లింక్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం తప్పని సరి చేయగా.. సుప్రీంకోర్టు ఆ చర్యను తిరస్కరించిందని గుర్తుచేశారు. ఆధార్ లింక్ అనేది ఓటరు ఐచ్ఛికమని కూడా తీర్పు చెప్పిందన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిదానికీ ఆధార్ లింక్ ముడిపెట్టి ప్రజలను బెదిరించడం తగదన్నారు. ఆస్తి పన్నుకు, స్కీములకు కూడా ఆధార్ లింక్ పెట్టారన్నారు. ప్రజల సదుపాయాలు, స్కీములు కుదించడానికే ఆధార్ లింక్ చర్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని విమర్శించారు.

కొండపల్లి సుదర్శనరాజుకు జాషువా పురస్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగ విశ్రాంతాచార్యులు ఆచార్య కొండపల్లి సుదర్శనరాజుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థలు గుర్రం జాషువా పురస్కారాన్ని ప్రకటించాయి. మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య పెటేటి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి చేతుల మీదుగా ఆయన ఆ అవార్డును స్వీకరించారు. తెలుగు సాహిత్యంలో దళిత కవిత అనే మొదటి సంకలనాన్ని, వివిధ దళిత కవితా సంకలనాలను, జాషువాపై వ్యాసావళిని అందించిన సందర్భంగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సుదర్శనరాజు తెలియజేశారు.

దిశ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: నగరంలోని దిశా పోలీస్‌స్టేషన్, సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్లను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అత్యంత ఆధునికంగా నిర్మించిన దిశా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చే మహిళలకు, వారి పిల్లలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వసతులను గమనించారు, ఫిర్యాదులను పరిష్కరిస్తున్న తీరుపై ఆరా తీశారు. కుటుంబ కలహాలతో వచ్చే పలు జంటలకు ఇస్తున్న కౌన్సిలింగ్‌ను పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విద్యార్హతలను తెలుసుకొని, అక్కడి సాఫ్ట్‌వేర్‌లపై వారికున్న పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. స్టేషన్లో ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ ల్యాబ్‌ను పరిశీలించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా విస్తృత అవగాహనకు ప్రత్యేక వీడియోలను రూపొందించి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల డిసిపి కె..శ్రీనివాసరావు, నార్త్ ఎసిపి, దిశాఎసిపి, ఇతర అధికారులు ఉన్నారు.

నేడు జైపూర్ 'రగ్ ఉత్సవ్ 2023' ప్రారంభం

ప్రజాశక్తి- కలెక్టరేట్: దేశంలో హ్యాండ్‌మేడ్ రగ్గుల తయారీలో ప్రఖ్యాతి గాంచిన జైపూర్ రగ్స్ వార్షిక 'రగ్ ఉత్సవ్ 2023' ను ఈనెల 27న దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో ప్రారంభించనున్నట్లు జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, .ఈ రగ్ ఉత్సవ్‌లో ధుర్రీస్, హ్యాండ్ టఫ్టెడ్, హ్యాండ్లూమ్ అండ్ హ్యాండ్ నాటెడ్, మంచాహ్ కలెక్షన్‌పై ప్రత్యేక తగ్గింపులు, నేత కార్మికులతో ఇంటరాక్టివ్ సెషన్‌లు, జెఆర్ మెరిటోరియస్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంలు ఉన్నాయన్నారు. విభిన్న రగ్ కేటగిరీలలో కస్టమర్లకు 10 నుంచి 80 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు.,బోర్డు పరీక్షలలో 75 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తామన్నారు. ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.మరింత సమాచారం కోసం www.jaipurrugs.com వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ప్రస్తుతానికి నిలిచిన ఉక్కు ప్రైవేటీకరణ

బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం ప్రస్తుతానికి నిలిచిందని, ఇది ఇప్పట్లో జరగదని బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు అన్నారు. మంగళవారం సాయంత్రం లాసెన్స్ బే కాలనీలోని బిజెపి నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పబ్లిక్ సెక్టార్‌లో కొనసాగాలంటే దాని పరిస్థితిని మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఏ విధంగా లాభసాటిగా నడిపించాలన్న దానిపై తాము ఆలోచనలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టీల్‌ప్లాంట్‌లోని మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను వాడుకలోకి తీసుకురావడానికి కావలసిన ఆక్సిజన్ ప్లాంట్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్ఐఎన్ఎల్‌లో ఉన్నటువంటి 19500 ఎకరాల భూములు స్టీల్‌ప్లాంట్‌వి కాదని, అవి కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉన్నాయని అన్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై మాయమాటలు ఆపండి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'కేంద్రంలోని బిజెపికి చెందిన ఎంపీలు, మంత్రులు ఒక్కొక్కరూ ఒక్కోసారి విశాఖ వచ్చి ఒక్కో ప్రకటన చేస్తూ కార్మికులు, ప్రజలను మభ్యపెట్టే యత్నాలను మానుకోవాలి. నిజంగా స్టీల్‌ప్లాంట్‌పై చిత్తశుద్ధి ఉంటే ప్రైవేటీకరణ చేయడం లేదని కేంద్రం ఉక్కు మంత్రిచే స్పష్టమైన ప్రకటన చేయించాలి' అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌పై ప్రకటన చేయాల్సిన కేంద్ర స్టీల్ మంత్రి కులస్తే ఇక్కడి నిరసనలకు భయపడి విజయవాడ నుంచి విశాఖకు రాకుండా అర్ధాంతరంగా పలాయనం చిత్తగిస్తే జివిఎల్ ప్రగల్భాలు దేనికంటూ ప్రశ్నించారు.

కెవిపిఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- కలెక్టరేట్: దళితులకు సామాజిక న్యాయం లక్ష్యంగా ఈనెల 29న విజయవాడలో చేపట్టే కెవిపిఎస్ మహాధర్నాను జయప్రదం చేయాలని యూనియన్ నగర ఉపాధ్యక్షుడు వై.రాజు పిలుపునిచ్చారు.. మంగళవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76ఏళ్లు గడిచినా దేశంలో దళితులపై దాడులు అత్యాచారాలు, గ్రామ బహిష్కరణలు జరగడం శోచనీయమన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బిజెపి, ఆర్ఎస్ఎస్ గూండాలు దళితులపై దాష్టికానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ ప్రభుత్వ దివాళాకోరు, ప్రజావ్యతిరేక విధానాలకు వైసిపి, టిడిపితోపాటు సామాజిక న్యాయం ఎజెండా వచ్చిన జనసేన కూడా అండగా నిలవడం దౌర్భాగ్యమన్నారు. నవరత్న ఫ్యాక్టరీ స్టీల్‌ప్లాంట్‌ను కారుచౌకగా ప్రయివేటుకు కట్టబెట్టే మోడీ ప్రభుత్వ విధానాలకు వీరు వంత పాడడం అన్యాయమన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, దళితులకు రిజర్వేషన్లు, హక్కుల హననం, దళిత సంక్షేమ పథకాలకు మంగళం పాడడం వంటి అనేక సమస్యలపై ఈ నెల 29న విజయవాడ ధర్నా చౌక్‌లో చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని నీరుగార్చే 41సిఆర్‌పిసిని రద్దు చేయాలని, సబ్‌ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, దళితులకు300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, జస్టిస్‌పున్నయ్య కమిషన్ సిఫార్సుల అమలు వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జివిఎంసి కార్మికులతో యాజమాన్యం చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలన్నారు.కార్యక్రమంలో కెవిపిఎస్ జగదాంబ జోన్ కార్యదర్శి ఎం. ఈశ్వరరావు, ఎం. సుబ్బారావు, ఎన్.ఎర్రిబాబు, వై.సురేష్ పాల్గొన్నారు.

IN THE HONOUSTABLE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE CUM PROHIBITION AND EXCISE AT SRIKAKULAM.
O.S. 328/2021

Between:
Koribilli Uma Maheswari and another
--Plaintiffs.
And:
Duvvada Omnamasivaya and 2 others
--Defendants.
To.
D-1. Duvvada Omnamasivaya, S/o late Sarveswara Rao, aged 63years, retited employee, D.No. 23-5-11, Gavara Palem, Anakapalli, Vishakapatnam District.
Present: Plot No. 303, Sivaji towers, Rajanagar Colony, Anakapalli, vishakapatnam District.

Please take notice that the above Suit 328/2021 is Posted to four your appearence in the above said Court on **date 10-10-2023** you are (Defendant No:1) informed to appear on the said **date 10-10-2023 at 10.30 am,** above said Court in Person or through Advocate and if you fail to appear the court aforesaid Matter will be decided exparty on merits.

M.H. G.L.N. RAJU
ADVOCATE,
SRIKAKULAM,
PH: 986673 4380.

రాజధాని పేరిట హడావుడి ఎందుకు ?

ప్రజాశక్తి- కలెక్టరేట్: ప్రజలు కోరుకోనప్పుడు, విశాఖ పాలనా రాజధాని అంటూ వైసిపి నేతలు తెగ హడావుడి చేయడం ఎందుకని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ ప్రశ్నించారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ విశాఖ రాజధానిపై ప్రేమ ఉంటే, సిఎం జగన్‌రెడ్డి ఇక్కడి నుంచే పోటీ చేసి గెలవాలన్నారు. జగన్ సర్కారుకు తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులకు, శాంతియుత నిరసనలను అడ్డుకునే హక్కు లేదన్నారు.ఓటమి భయంతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి దొంగదెబ్బ తీయాలని వైసిపి ప్రభుత్వం చూస్తోందన్నారు. సమావేశంలో పి.వసంతరావు, బి.వెంకటేశ్వరరావు, ఎ.మధుసూదనరావు, జి.మోహన్ పాల్గొన్నారు.

ఉండవల్లికాదు.. ఊసరవెల్లి

కలెక్టరేట్ : చంద్రబాబు కేసును సిబిఐకి అప్పగించాలని వ్యాఖ్యలు చేసిన రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి కాదని, ఊసరవెల్లి అని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి ధ్వజమెత్తారు. . మంగళవారం టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళ ఆధ్వర్యంలో జగన్ పాలన బాగుందన్న ఒవైసీల వ్యాఖ్యలకు మాస్కులు ధరించి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ప్యాకేజీ తీసుకొని కేసు వేశారని విమర్శించారు.

IN THE HONOURABLE COURT OF THE MAHILA COURT CUM-VI ADJ SESSIONS JUDGE AT VISAKHAPATNAM
EP NO. 210/2020 IN AA NO.732/2017
Between:
M/s.Shriram finance company ltd. Rep. by its G.P.A Holder Sri.Chiriki Ramesh S/o Kannam Naidu age 40 yrs, Visakhapatnam .... DECREE HOLDER/CLAIMANT
And:
1. Mailapalli Anuradha
2. Dundi Jnanaraj Kumar AND OTHERS
... JUDGEMENT DEBTORS
NOTICE UNDER ORDER 21 RULE 37 OF CPC TO JDR2
2. Dundi Jnanaraj Kumar S/o Ratna Raju D.No.3-281, Adarsh Nagar,Old Govt.Dairy Farm,Visakhapatnam
Whereas you have failed to satisfy an award passed against you on 24/04/2017 in A.A.732/2017 in the favor of Dhr for an amount of Rs.1,25,448/- (one lakh twenty five thousand four hundred and forty eight rupees) and the Dhr filed the above Execution of the award praying the Honourable court to arrest the JDR2 as per the provisions under Order 21 rule 38 of CPC to satisfy the EP amount of Rs. 1,72,246/- (one lakh seventy two thousand two hundred and forty six only)
Whereas it is ordered that notice under order 21 rule 37 of CPC by way of this publication notice since you are avoiding to take notice. Therefore,it is ordered that you should attend the court on **09/10/2023 at 10.30AM** before the court in person or through your advocate failing which the matter would be decided in your absence by setting you exparte.
B.JAGADEESWARA RAO,Advocate
#11-155/1 ,Chandinagar, Simhachalam,
Visakhapatnam-28, Mobile no: 9948706699

IN THE HONOURABLE COURT OF VII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT VISAKHAPATNAM
EP NO.60/2023 IN AA NO.91/2019
Between:
M/s.Shriram finance company ltd. Rep. by its G.P.A Holder Sri.Chiriki Ramesh S/o Kannam Naidu age 40 yrs, Visakhapatnam .... DECREE HOLDER/CLAIMANT
And:
1.Vadamodhul Srinivasa Rao
2. Valisetty Ramana Babu AND OTHERS
... JUDGEMENT DEBTORS.
NOTICE UNDER ORDER 21 RULE 22 OF CPC TO JDR2
2. Valisetty Ramana Babu S/o Adivayya
D.No.20-1-51 Asipapa street,AVN College out gate,
Visakhapatnam-530001
Whereas you have failed to satisfy an award passed against you on 30/04/2019 in A.A.91/2019 the favor of Dhr for an amount of Rs.1,90,007/- (one lakh ninty thousands and seven rupees) and the Dhr filed the above Execution of the award praying the Honourable court to arrest the JDR2 as per the provisions under Order 21 rule 38 of CPC to satisfy the EP amount of Rs. 2,21,308/- (Two Laksh Twenty One thousand three hundred and eight only)
Whereas it is ordered that notice under order 21 rule 22 of CPC by way of this publication notice since you are avoiding to take notice. Therefore,it is ordered that you should attend the court on 31/10/2023 at 10.30AM before the court in person or through your advocate failing which the matter would be decided in your absence by setting you exparte.
B.JAGADEESWARA RAO,Advocate
#11-155/1 ,Chandinagar,
Simhachalam,Visakhapatnam-28

నత్తనడకన కన్వెన్షన్ డీడ్ రిజిస్ట్రేషన్లు

- నేటితో ముగియనున్న గడువు
- సగమైనా పూర్తికాని రిజిస్ట్రేషన్లు
- పట్టాల్లోని తప్పులు సరిదిద్దడంలో జాప్యం
- ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక హౌస్ కమిటీ సమస్య పరిష్కారంలో భాగంగా 301జిఒను సవరిస్తూ జిఒ 71ప్రకారం చేయాల్సిన పట్టాల కన్వెన్షన్ డీడ్ రిజిస్ట్రేషన్లు నత్తనడకన సాగుతున్నాయి. ఈనెల 27 తుదిగడువు అయినప్పటికీ ఇప్పటివరకు మూడో వంతు రిజిస్ట్రేషన్ల కాకపోవడంతో గడువులోగా పూర్తిస్థాయి రిజిస్ట్రేషన్లు సాధ్యమయ్యేనా అని పలువురు భావిస్తున్నారు. పట్టాల్లో దొర్లిన తప్పులు, సరిహద్దుల విషయమై లబ్ధిదారుల ఆందోళన నేపథ్యంలో, వాటిని సరిచేయాలని తహశీల్దార్‌కు అర్జీలు పెట్టినా సమస్య పరిష్కారం కాకపోవడంతో రిజిస్ట్రేషన్లకు ఆటంకంగా ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ గడువును పెంచి, అందరి పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు హయాంలో జిఒ301కింద గాజువాకలో ఏడు వేల పట్టాలను హౌస్ కమిటీ బాధితులకు అందజేశారు. అయితే పట్టాల జారీతో హౌస్ కమిటీ సమస్య పరిష్కారమౌతుందని భావించినా, అందులో పేర్కొన్న నిబంధనలతో పట్టాదారులు ఆందోళన వ్యక్తంచేశారు. ఐదేళ్ల వరకు ఎలాంటి ఇళ్లనిర్మాణాలకుగానీ, రిజిస్ట్రేషన్లకుగానీ అనుమతి లేదని చెప్పడంతో పట్టాలు ఇచ్చినా ప్రయోజనం లేని పరిస్థితి నెలకొంది.

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది ఫిబ్రవరిలో జిఒ 301కి కొన్ని సవరణలు చేస్తూ, పట్టాల రిజిస్ట్రేషన్‌కు వీలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి .జిఒ 71జారీ చేశారు. గతంలో ఇచ్చిన పట్టాలైనా, రిజిస్ట్రేషన్ చేయించుకుంటే లబ్ధిదారులకు పూర్తి హక్కులు వర్తిస్తాయని అధికారులు వెల్లడించారు. అంతవరకు బాగానే ఉన్నా, రిజిస్ట్రేషన్లు ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఇంకా మందకొడిగా సాగుతూ, కనీస స్థాయిలో చేయని పరిస్థితి ఉంది. ఈనెల 27నాటికి కన్వెన్షన్ డీడ్ రిజిస్ట్రేషన్ల గడువు ముగుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఏడు వేలకుగాను కేవలం 2500మందిలోపే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

హౌస్‌కమిటీ లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాల్లో చోటుచేసుకున్న తప్పులు, సరిహద్దుల గుర్తింపులో తేడాలతో సంబంధిత పట్టాదారులు రిజిస్ట్రేషన్‌కు వెళ్లకుండా, ఆయా పట్టాలను సరిచేయాలంటూ స్థానిక తహశీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. దీనిపై ఇంతవరకు పరిష్కారచర్యలు చేపట్టకపోవడంతో దాదాపు మూడు వేలమంది రిజిస్ట్రేషన్ చేయించుకోలేని పరిస్థితి ఉంది. హౌస్ కమిటీ పట్టాల్లో దొర్లిన తప్పులపై లబ్ధిదారులకు అవగాహన లేకపోవడం, వాటిని సకాలంలో సరిచేసే చర్యలు అటు విఆర్‌ఒలుగానీ, తహశీల్దార్‌గానీ చేపట్టకపోవడంతో పట్టాదారులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాక బాధితులు ఏ రోజు రిజిస్ట్రేషన్‌కు వెళ్లాలో సమాచారం ఇవ్వకపోవడం వల్ల పలువురు రిజిస్ట్రేషన్‌కు రాలేకపోతున్నారు. ఇపుడు సమయం ముగియనుండడంతో ఆందోళన చెందుతున్నారు. గాజువాక, పెదగంట్యాడల్లో రోజుకు వందకు మించి రిజిస్ట్రేషన్ చేయలేమని సంబంధిత అధికారులు అంటున్నారు. ఇపుడు మరో నాలుగున్నర వేల వరకు పట్టాలు రిజిస్ట్రేషన్ కావాల్సి ఉంది. సచివాలయాల వారీగా పట్టాదారులకు రిజిస్ట్రేషన్‌పై సరైన సమాచారం అందకపోవడంతో ఒక్కోరోజు ఎక్కువ మంది రావడం, మరికొన్ని రోజుల్లో ఏకంగా రాకపోవడం వంటి పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

డిప్యూటీ తహశీల్దార్ వివరణ

దీనిపై వివరణ కోసం గాజువాక తహశీల్దారును సంప్రదించే ప్రయత్నం చేయగా, ఆయన అందుబాటులో లేరు. డిప్యూటీ తహశీల్దార్ త్రినాధ్‌ను వివరణ కోరగా, అన్ని పట్టాల రిజిస్ట్రేషన్‌కు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రిజిస్ట్రేషన్ గడువు పెంచాలి: సిపిఎం

గాజువాక హౌస్ కమిటీ పట్టాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ గడువు పెంచాలని సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు తెలిపారు. ఈ నెల 27తో ముందుగా ప్రకటించిన గడువు ముగియడం, అనేకమంది పట్టాదారులు ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోని పరిస్థితుల్లో,మరో రెండు నెలల గడువు పెంచాలని కోరారు.

నేరాలు ఘోరాలు

విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి-పెందుర్తి : మండలంలోని ఎస్ఆర్ పురం గ్రామానికి చెందిన విద్యార్థి అదృశ్యమైనట్లు పెందుర్తి పోలీస్టు స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. దీనికి సంబంధించి తండ్రి ఎర్ర అప్పారావు కథనం ప్రకారం... ఈ నెల 25వ తేదీన ఎర్ర స్వరూప్ గాజువాకలోని ఐటిఐకి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. రెండు రోజులు గడిచినా ఇంటికి రాకపోవడంతో బంధువులు ఇళ్లలో, తెలిసిన వారి ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ కానరాలేదు. దీంతో తండ్రి అప్పారావు పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని కృష్ణదేవిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోద్యం గ్రామ పేకాట శిబిరంపై మంగళవారం ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో దాడులు చేశారు. ముందుస్తు సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి ఏడుగురును అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.10,200 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం కో-ఆపరేటివ్ కాలనీలో నివాసముంటున్న ఉపాధ్యాయుడు ఆవుగడ్డ గంగాధర్‌రావు అనారోగ్యం బాధలు భరించలేక మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. హుకుంపేట మండలం పాత కడవ ఎంపీపీ స్కూల్లో గంగాధర్ రావు ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఆయన కొన్ని సంవత్సరాల నుండి బీపీ, షుగర్‌తో పాటు ఆస్తమాతో బాధపడుతున్నాడు. రోగాల కారణంగా మానసికంగా ఇబ్బంది పడుతూ మంగళవారం ఆయన సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు గంగాధరరావు భార్య యమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో ట్రాఫిక్ రూల్స్‌పై ఎస్ఐ రఘురాం మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనం నడపకూడదని, ముగ్గురు ఒకే వాహనం మీద వెళ్లకూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, రోడ్డు దాటేటప్పుడు చుట్టూ గమనించాలని, బాలలకు వాహనాలు ఇవ్వకూడదని, లైసెన్స్ ఉన్న వారు మాత్రమే వాహనం నడపాలని తెలిపారు. స్పీడ్ డ్రైవింగ్‌తో యువత ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపల్లి గ్రామస్తులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

లింక్డెన్ ప్రీమియం సభ్యులుగా గీతం విద్యార్థులు

ప్రజాశక్తి-మధురవాడ : ప్రపంచ ప్రఖ్యాత వృత్తినిపుణుల సమూహం లింక్డెన్ గీతం విద్యార్థులకు ఉచితంగా ప్రీమియం సభ్యత్వాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. లింక్డెన్ గ్రోత్ పార్టనర్ షిప్ అధిపతి రాందాస్ కన్నన్ మాట్లాడుతూ, ఉద్యోగ అవకాశాల అన్వేషణ, ఇంటర్న్‌షిప్ లభించే సంస్థలు, నిపుణుల సలహాలు, సూచనలు పొందడం, ప్రపంచ వ్యాప్తంగా విలువైన సమాచారంతో అనుసంధానం చేయడంలో లింక్డెన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గీతం విద్యార్థులు తమ కెరీర్‌ను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవడానికి లింక్డెన్‌ను వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్, గీతం కెరీర్ గైడెన్స్ సెల్ డిప్యూటీ డైరక్టర్ అనిల్ మాట్లాడుతూ, లింక్డెన్ ద్వారా 2022-23 సంవత్సర కాలంలో 12 వేల మంది గీతం విద్యార్థులు సభ్యులుగా చేరారని, పరువురు గీతం విద్యార్థులు వివిధ దేశాలలో ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు పొందారని తెలిపారు. కెరీర్ గైడెన్స్, మెంటారింగ్ విభాగం డైరక్టర్ ఉమాదేవి, కెరీర్ ఫుల్ ఫిల్‌మెంట్ డైరక్టర్ సి.ఎ.శ్రీరామ్ మాట్లాడుతూ, లింక్డెన్ ద్వారా ప్రపంచంలోని వివిధ రంగాల నిపుణులతో గీతం విద్యార్థులు అనుసంధానం కావాలని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

వృథాగా తాగునీరు

రెండేళ్లుగా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - ఆనందపురం: పెరుగుతున్న జనాభాకు అవసరమైన జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ముఖ్యంగా తాగునీరుపై తగు శ్రద్ధ వహించాలి. కానీ సుమారు రెండేళ్లుగా తాగునీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆనందపురం మండలం బంటుపల్లి కల్లాల రోడ్డు శుభశ్రీ ఫంక్షన్ హాల్ వై.జంక్షన్ దగ్గర రెండు సంవత్సరాలుగా తాగునీరు పైప్ లైన్ లీకేజీ అవుతూ నీరు వృథాగా పోతోంది. భారీ వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణించడం వల్ల సిసి రోడ్డు కింద ఉండే పైపు పగిలి నీరు వృథాగా పోతోంది. స్వచ్ఛమైన తాగునీరు రోడ్డుపై నుంచి ప్రతిరోజూ కాలువవలే ప్రవహిస్తోంది. బోనీ వాటర్ వర్క్స్ నుంచి ప్రతి గ్రామానికి పంపించడానికి ఏర్పాటుచేసే తాగునీటి పైపులైన్ పగిలింది. పట్టించుకోవాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నీరు వృథా అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి మరమ్మత్తులు చేసి తాగునీరును వృథా కాకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డుపై వృథాగా పోతున్న తాగునీరు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రేవిడి విద్యార్థులు

ప్రజాశక్తి- యంత్రాంగం

పద్మనాభం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, సింహాచలంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీల్లో రేవిడి విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. 17 ఏళ్లలోపు బాల బాలికలు ఎస్.కిషోర్, ఎమ్.ఇందు, 14 ఏళ్ల లోపు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కె.దివ్య, టి.చరణ్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వి.శంకరరావు తెలిపారు. విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి పి.రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్.రవికుమార్, ఆర్.శంకరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

జిల్లా స్థాయికి ఎంపిక

భీమునిపట్నం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన స్థానిక సిబిఎం, ఎయిడెడ్ హైస్కూల్, బిజిఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన వారిలో 14, 17 ఏళ్ల లోపు విద్యార్థులు పి.ఆదిత్య, ఎం.గురుచరణ్, బి.రామ్‌తేజ, ఎం.తేజేష్, కె.కార్తీక్, పి.వంశీకృష్ణ, ఎ.ప్రణీత్, జి.చైతన్య, ఎ.తేజ యశ్వంత్ ఉన్నారు. ఈ నెల 27న యలమంచిలిలోని కొత్తకోట జెడ్పీ హైస్కూల్‌లో జరుగనున్న జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్, త్రో బాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. సిబిఎం ఎయి డెడ్ హైస్కూల్ కరస్పాండెంట్ పి.ఎ.విజయకుమారి, బిజిఎం స్కూల్ కరస్పాండెంట్, పిఎస్ చందు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.సాయిశాంతి, పిఇటి రాంబాబు విద్యార్థులను అభినందించారు.

ఆలయాన్ని అభివృద్ధి చేద్దాం : ఇఒ

ప్రజాశక్తి- సింహాచలం: సింహాచలం దేవస్థానం అభివృద్ధికి అందరమూ కృషిచేద్దామని ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులతో ఇఒ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు నుంచి పలు సలహాలు, సూచనలు తీసుకున్నారు. భక్తులకు కల్పించాల్సిన మెరుగైన సదుపాయాలు త్వరగా పూర్తిచేయాలని ఇఒ దృష్టికి తీసుకెళ్లారు. నగరంలో ఉన్న ప్రహ్లాద కల్యాణమండపాన్ని దేవస్థానం స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని ట్రస్టు బోర్డు సభ్యులు గంట్ల శీనుబాబు కోరారు. అనుబంధ దేవాలయాల అభివృద్ధికి కూడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దినేష్‌రాజ్, దొడ్డి రమణ, ఎస్.శ్రీదేవి, శ్రీదేవి వర్మ, వంకాయ సాయి నిర్మల, ఎం రాజేశ్వరి, బయ్యవరపు రాధ, డి.రామలక్ష్మి, పాత్రుడు, ప్రత్యేక ఆహ్వానితులు నరసింహమూర్తి, చందు యాదవ్ పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సలహాలు : సీనియర్ జడ్జి శేషమ్మ

ప్రజాశక్తి -ఆనందపురం : మహిళలకు, రైతులకు, కార్మికులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు ఇవ్వనున్నట్లు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవి.శేషమ్మ తెలిపారు. వేములవలస సచివాలయంలో విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యాన రైతులకు, రైతు కూలీలకు, ఎన్ఆర్ఇజిఎస్ కూలీలకు మంగళవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. రైతు కూలీలకు, కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు, వాటి అమలును ప్రజలనడిగి శేషమ్మ తెలుసుకున్నారు.

కార్మికశాఖ ఉప కమిషనర్ ఎం.సునీత మాట్లాడుతూ, కార్మిక శాఖ ద్వారా అమలవుతున్న ఈ- శ్రమ కార్డులు, కనీస వేతనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ్‌ప్రసాద్, మండల వ్యవసాయాధికారి సిహెచ్.సంధ్యరత్నప్రభ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోరాడ రాంబాబు, అప్పలస్వామి నాయుడు, రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి శేషమ్మ

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న వైటి.దాస్

స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తే సహించం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని ప్రయత్నిస్తే సహించేది లేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటకమిటీ ప్రతినిధి వైటి.దాస్ స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ వద్ద చేపట్టిన దీక్షలు 957వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరంలో స్టీల్‌ప్లాంట్ ఇఎస్ఎఫ్, ఇఆర్ఎస్, ఇఎండి విభాగాల ప్రతినిధులు, కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి వైటి.దాస్ మాట్లాడుతూ, ఉక్కు కర్మాగారాన్ని స్టీల్ మంత్రి కులస్తే రాక దేనికి సంకేతమని ప్రశ్నించారు. కర్మాగారంలోని కీలక విభాగాలను ప్రయివేటు వారికి అప్పగించే కుట్రలను తెరలేపడానికా అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీగా సమావేశం నిర్వహించామని, దానిలో స్టీల్ మంత్రి పర్యటనపై తమ నిరసనను తెలియజేయడం ద్వారా కార్మికుల ఆగ్రహాన్ని వారికి తెలియజేయడం జరుగుతుందని వివరించారు. అందుకే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ, మంత్రి ఇక్కడికి వచ్చిన సమయంలో మాటలు మార్చిన సంగతిని గుర్తు చేశారు. నిలకడ లేని ప్రకటనలతో కార్మిక ఉద్యమాన్ని అణిచివేద్దామని ప్రయత్నిస్తే కార్మికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పటికైనా మంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పోరాట కమిటీ నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ, విశాఖ ఉక్కును ముక్కలు చేసి అమ్మాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. పూర్తి సామర్థ్యంతో విశాఖ ఉక్కు ఉత్పత్తికి కేంద్రం సహకరించాలని డిమాండ్ చేశారు. దీక్షా శిబిరంలో వెంకటరావు, గంగాధర్, గోవిందు, గణేష్, దేముడు, సిహెచ్.సత్యనారాయణ, పెంటయ్య, లాంబ్రిడ్, సుమన్, ఎంఆర్‌కె.రావు తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్స్ ఆరోగ్యానికి ఉపయోగం

మిల్లెట్స్ ఆహారాన్ని పరిశీలిస్తున్న రాజేశ్వరి

ప్రజాశక్తి -గాజువాక : మిల్లెట్స్ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఆంధ్ర యూనివర్సిటీ న్యూట్రిషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.రాజేశ్వరి అన్నారు. గాజువాక ఎంవిఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో మిల్లెట్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మిల్లెట్స్ తినడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మారుతున్న జీవన శైలిలో వీటి అవసరం చాలా ఉందన్నారు. ఒత్తిడిని జయించే శక్తి మిల్లెట్స్‌కు ఉందని పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు మాట్లాడుతూ, ఈ ఏడాది తమ కళాశాలలో మిల్లెట్స్ -2023 పేరుతో కళాశాల క్యాంపస్‌లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేరా మట్టి మేరా దేశ్ ర్యాలీ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం, నేలతేరు గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న కలశంలో గుప్పెడు మట్టిని వేసి విద్యార్థినులు, ఎస్ఎంసి సభ్యులు పాఠశాల ప్రాంగణంలో తిరిగారు. అనంతరం నేలతేరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు సత్యనారాయణ

సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి - సింహాచలం : సిఐటియు నాయకులు పైడా సత్యనారాయణ చిరస్మరణీయుడని, ఆయన మృతి ప్రజా, కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం గుండెపోటుతో కన్నుమూసిన సత్యనారాయణ సంతాప సభ అప్పన్నపాలెంలోని వారి స్వగృహం వద్ద మంగళవారం జరిగింది. తొలుత ఆయన మృతికి పలువురు నివాళ్లర్పించారు. సంతాప సభలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ సత్యనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని స్థాపించి వారి హక్కులపై నిరంతరం పోరుబాట సలిపారన్నారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచారని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ మాట్లాడుతూ బిహెచ్‌పివిలో ఉద్యోగ విరమణ అనంతరం సత్యనారాయణ సింహాచలం ప్రాంతంలోని సమస్యలపై పోరాడారన్నారు. పంచగ్రామాల సమస్యపై జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. నిరంతరం శ్రమజీవుల పక్షాన నిలిచారని కొనియాడారు. సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కార్యకర్తగా, నాయకునిగా సత్యనారాయణను పేర్కొన్నారు. సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.వెంకటరావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, శేషారత్నం, సత్యనారాయణ సహచరులు నానాజీరావు, వెంకటరావు తదితరులు మాట్లాడారు. సత్యనారాయణ భార్య సూర్యకాంతాన్ని, కుటుంబీకులను పలువురు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం నాయకులు బి.రమణి, ఆర్‌కెఎస్‌వి.కుమార్, బిహెచ్‌పివి సిఐటియు నాయకులు ప్రకాష్, సిఐటియు నాయకులు జ్యోతీశ్వరరావు, ఎంవి.ప్రసాదరావు, వి.ప్రభావతి, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎంఎంసికి సత్యనారాయణ పార్థివ దేహాన్ని అప్పగిస్తున్న కుటుంబీకులు, సిపిఎం, సిఐటియు నాయకులు

ఎంఎంసికి పార్థివ దేహం అప్పగింత

సత్యనారాయణ పార్థివ దేహాన్ని విద్యార్థుల పరిశోధనార్థం ఆంధ్రా మెడికల్ కాలేజీకి ఆయన కుటుంబ సభ్యులు, సిపిఎం, సిఐటియు నాయకులు అప్పగించారు.

కుట్టు మిషన్లు అందిస్తున్న కార్పొరేటర్ స్టాలిన్ పప్పు రాజారావు తదితరులు

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-గాజువాక: గాజువాక పరిధి శ్రీనగర్‌లోని సీఎల్సీ చర్చిలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లోని పేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. సంస్థ చైర్మన్ బిషప్ మొహంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 72వ వార్డు కార్పొరేటర్ ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ, పేదలకు తోడ్పాటునందించడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సమృద్ధి దిశగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో వీవర్స్ అసోసియేషన్ నాయకులు పప్పు రాజారావు, ఆల్ఫ్రెడ్ మొహంతి, మెర్సీ మొహంతి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి -యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ టిడిపి నాయకులు దీక్షలు కొనసాగిస్తున్నారు.

భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద పార్టీ నాయకులు అర్ధనగ్నంగా దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, నాయకులు గంటా నూకరాజు, డిఎఎన్‌రాజు, సరగడ అప్పారావు, యరబాల అనిల్ ప్రసాద్, పతివాడ రాంబాబు, తమ్మిన వెంకటరమణ పాత్రుడు, కొక్కిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అరిలోవ : తూర్పు నియోజకవర్గ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యాన 12వ వార్డు ప్రధాన కార్యాలయంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, నాయకులు పట్టాభి, ఒమ్మి అప్పలరాజు, గొలగాని పాలారావు, బుడుమూరి గోవింద్, పోతన రెడ్డి, ఒమ్మి పోలారావు, వై.సన్యాసిరావు, గాడి సత్యం, ముగడ రాజారావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాచలం: సింహాచలం టిడిపి నాయకులు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, నాయకులు పాసర్ల ప్రసాద్, పంచదార శ్రీనివాసరావు, మేకల కాసుగోపాల్, పట్నాల ధర్మరాజు, అవినాష్, బంతి శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ :34వ వార్డు మనోరమ థియేటర్ పరిసర ప్రాంతాలలో 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గండి బాబ్జి ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రభుత్వ అరాచకాలను, చంద్రబాబు అక్రమ అరెస్టులను వివరించారు. అనంతరం 31, 32, 33 వార్డుల నాయకుల ఆధ్వర్యంలో అల్లిపురం కూడలిలో నిరసనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షులు దాసరి దుర్గారెడ్డి, మహేష్, బంటుపల్లి సూర్యనారాయణ, వాసుపల్లి రామ్‌కుమార్, పుక్కల రాజేశ్వరి కెవి.రాజు, గరికిన ధనరాజు, సరస్వతి, దాసరి సత్యనారాయణ, విల్లూరి చక్రవర్తి పాల్గొన్నారు.

రాంబిల్లి : టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా మండలంలోని పంచదార్ల గ్రామంలో టిడిపి నాయకులు దినుబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొనిరెడ్డి అప్పలస్వామి నాయుడు (ప్రసాద్), గ్రామ మహిళలు యువత, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : చంద్రబాబును అరెస్ట్ చేసి పైశాచిక ఆనందంలో వైసిపి నాయకులు ఉన్నారని, వైసిపి ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైనదని చోడవరం మాజీ శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. మండలంలోని రాజాం మూడు రోడ్ల కూడలిలో మంగళవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, నాయకులు గూనూరు మల్లు నాయుడు, గోకివాడ కోటేశ్వరరావు, దొడ్డి కిషోర్, కోరుకొండ రవికుమార్, ఎంవివి సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి : చంద్రబాబు అక్రమ అరెస్టును గ్రామస్థాయిలో ప్రజానీకానికి తెలిపే విధంగా 'బాబుతో మేము' కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మున్సిపాలిటీ కొక్కిరాపల్లి వార్డులో మంగళవారం చేసిన ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్ఎస్.నాగేశ్వరరావు, గొర్లె నానాజీ, మజ్జి రామకృష్ణ, బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలో అర్ధనగ్న దీక్షలో టిడిపి నాయకులు

నక్కపల్లి: నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. బాబుతో నేను కరపత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని కొత్త ఎల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కొల్లు రాంబాబు ఆధ్వర్యంలో యువకులు, మహిళలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలం టీడీపీ ఉపాధ్యక్షులు కొల్లి గోవిందరావు, కొత్తఎల్లవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు శివకుమార్, పంచాయతీ వైస్ సర్పంచ్ అల్లు రామకృష్ణ, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు తామరాన నాగరాజు, సెక్రెటరీ గొర్రెపాటి చినబాబు, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు కొల్లు రామకృష్ణ, పార్టీ నాయకులు చింతి శేషకుమార్, శెట్టి గోవింద, భీమిరెడ్డి రాజులనాయుడు, శెట్టి రాజబాబు, మాజీ గ్రామ టిడిపి సెక్రెటరీ బయలపూడి అప్పలనాయుడు పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధికి రుణాలు వేగవంతం

బ్యాంకర్లకు కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆదేశం

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లా యంత్రాంగం ప్రతిపాదించిన చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి వర్గాలకు మంజూరు చేసే రుణాలను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి బ్యాంకు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన డిసిసి (డిస్ట్రిక్ట్ కన్సల్టేషన్ కమిటీ), డిఎల్ఆర్‌సి (డిస్టిక్ లెవెల్ రివ్యూ కమిటీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే బ్యాంకుల సహాయ సహకారాలు ఉండాలన్నారు. కొన్ని బ్యాంకులు రుణాల తిరస్కరణ సమంజసంగా లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల రుణాలను కొన్ని బ్యాంకులు జాప్యం చేస్తున్నట్లు తెలియవచ్చిందని పేర్కొన్నారు. సాంకేతికమైన లేదా డాక్యుమెంటరీ సమస్యలు ఉత్పన్నమైనప్పుడు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సరిదిద్దవచ్చని చెప్పారు. సూక్ష్మ పరిశ్రమలు ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని, స్వయం ఉపాధి రుణాల మూలంగా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని గుర్తించాలన్నారు. అనంతరం 2023-2024 ఆర్థిక సంవత్సర క్రెడిట్ ప్లాన్ లక్ష్యాల పైన సమీక్షించారు. బ్యాంకు లింకేజీ రుణాలు, జగనన్న తోడు, పీఎం స్వనిధి, టిడ్కో గృహాల నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్, నాబార్డు పథకాలు మొదలైన వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, ఏజిఎం ఆర్కే హనుమకుమారి, ఖాది సహాయ సంచాలకులు వి.పద్మ, పిడి డిఆర్డిఏ బి.లక్ష్మీపతి, మెప్మా పిడి సరోజిని, మత్స్యశాఖ డిడి పి.ప్రసాద్, ఉద్యానవన శాఖాధికారి ప్రభాకర్‌రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ప్రసాద్‌రావు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ఉక్కు రక్షణ యాత్రపై ప్రచారం

ప్రజాశక్తి-మునగపాక రూరల్

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సిపిఎం చేపట్టిన ఉత్తరాంధ్ర బైక్ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో సిపిఎం నాయకులు మంగళవారం కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మివేయాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 20 నుంచి జరుగుతున్న ఉక్కు రక్షణ యాత్ర 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక బైపాస్ రోడ్డుకు చేరుకుంటుందని, ఇందులో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ప్లాంట్ కార్మికులు, ఈ ప్రాంత ప్రజలు 1000 రోజులకు పైగా పోరాడుతున్నారని, అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు రక్షణకు సిపిఎం మొదటి నుండి పోరాడుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో ఉక్కు రక్షణకు కృషి చేయడం లేదని ఆరోపించారు. అక్టోబర్ 5వ తేదీన కూర్మన్నపాలెం స్టీల్ దీక్షా శిబిరం వద్ద వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని, ఇందులో సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆళ్ళ మహేశ్వరరావు, ఎస్ బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పేద రైతులు

సాగుదారులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని సాగుదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనిబాబు మాట్లాడుతూ మండలంలోని కెజె.పురం రెవెన్యూ పరిధిలోని రొట్టి మెట్టకు ఆనుకొని ఉన్న కొండపారంబోకు భూమిని రామయోగి అగ్రహారం, కొరువాడ, కెజె.పురం గ్రామాలకు చెందిన నిరుపేదలు 40 సంవత్సరాల నుండి జీడి మామిడి, మామిడి తోటలు పెంచుకొని జీవనోపాధి సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో సాగులో ఉన్న పేదల భూములు సర్వే చేసి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తానని చెప్పిన అధికారులు, ఎవరికీ ఇవ్వలేదని పేర్కొన్నారు. తక్షణమే భూమి పాస్ పుస్తకాలు మంజూరు చేసి, రుణాలు ఇప్పించాలని కోరారు. అనంతరం స్థానిక తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు, బాధిత పేదలు కక్కల చిన్నయ్య, కక్కల తులసి, కక్కల రవణమ్మ, సబ్బవరపు రాము, పి.అప్పలనాయుడు, జి.సూర్యనారాయణ, పెంటయ్య, అప్పారావు పాల్గొన్నారు.

కోరి ఆర్గానిక్ ఫార్మా ప్రమాదంపై విచారణ జరపాలి

సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకరరావు, కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

పరవాడ ఫార్మాసిటీలోని కోరి ఆర్గానిక్స్ పరిశ్రమలో మంగళవారం జరిగిన ప్రమాదంపై విచారణ చేపట్టాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పరిశ్రమలో రియాక్టర్ అమర్చే క్రమంలో చోటుచేసుకున్న ప్రమాదంలో రాజారావు (38) అనే కార్మికుడు మృతి చెండాదని పేర్కొన్నారు. మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీలో భారీ ప్రమాదాలతో పాటు చిన్న చిన్న తప్పిదాలతో కూడా కార్మికుల ప్రాణాలు పోతున్నాయని పేర్కొన్నారు. కనీసంగా రియాక్టర్ అమర్చే క్రమంలో సైతం భద్రతా చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇదే పరిశ్రమలో గతంలో రెండుసార్లు రియాక్టర్లు పేలిన ఘటనలో కార్మికులు మృత్యువాత పడ్డారరని, ఇటువంటి పరిశ్రమల పై తగిన చర్యలు తీసుకొని కార్మిక ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

మార్కెట్, ఆర్‌బికెల్లో దొరకని ఎరువులు

బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయం

ప్రజాశక్తి - యలమంచిలి

రైతులు యూరియా కోసం ఎగబడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం, వ్యవసాయశాఖ అధికారులు ఎరువుల కొరత లేదని చెబుతున్నా మార్కెట్లు, రైతు భరోసా కేంద్రాల్లో యూరియా దొరకడం లేదు. మరో వైపు వ్యాపారులు యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడక ఉడుపులు ఆలస్యమయ్యాయి. నీటి ఎద్దడి మూలంగా అరకొర నీటితో ఉడుపులు కానిచ్చారు. ఉడుపులు అయ్యాక నీరు లేకపోవడంతో ఎరువులు పెద్దగా వెయ్యలేదు. అయితే ఇటీవల ఎగువన కురిసిన వర్షాలకు శారద, మైనరు శారద నదీ ప్రాంతాల్లోని పొలాలకు కాలువల ద్వారా నీరు పారడంతో పొలాల్లో పుష్కలంగా నీరు చేరింది. దీంతో ఉడుపులు అయిన పొలాలకు, 70 రోజులు దాటిన నారును నాటిన పొలాలకు యూరియా అవసరం ఎక్కువైంది. ఆలస్యంగా పడిన నాట్లు ఎదగాలంటే సూచించిన మోతాదు కంటే యూరియా వాడటం అనివార్యమైంది. దీంతో మార్కెట్‌లోనూ, రైతు భరోసా కేంద్రాల్లోనూ యూరియ కొరత ఏర్పడింది. మార్కెట్లోని గ్రోమోర్ లాంటి ఔట్‌లెట్ స్టోర్లలోనూ యూరియా దొరక్క రైతులు రోడ్డెక్కుతున్నారు.

మండలంలోని జంపపాలెం, పోతిరెడ్డిపాలెం, ఏటికొప్పాక ప్రాంతాల్లో యూరియాను బ్లాక్ చేసి బస్తా రూ.350కు అమ్ముతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే యూరియా బస్తా ధర రైతు భరోసా కేంద్రంలో రూ.267 మాత్రమే. రైతుల అవసరాలను ఆసరా చేసుకొని వ్యాపారులు యూరియాను బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

ఇండెంట్ పెట్టాం.. త్వరలోనే వస్తుంది

మండలంలోని అన్ని ఆర్‌బికెల్లోనూ యూరియా అందుబాటులో ఉంచాం. నాట్లు ఆలస్యం కావడం మూలంగా దిగుబడి పెంచడానికి మోతాదుకు మించి రైతులు యూరియా వాడుతున్నారు. యలమంచిలి ఆర్‌బికెలో సుమారు 56 టన్నుల యూరియా ఉంచాం. పది రోజులుగా స్టాకు లేదు. మరో 26 టన్నుల యూరియా కోసం ఇండెంట్ పెట్టాం. అది త్వరలోనే వస్తుంది. రైతులకు కొరత రాకుండా చూస్తాం. అవసరమైన వారు ప్రస్తుతం పులపర్తి, రుక్మిణీపురం ఆర్బీకెలకు వెళ్లి యూరయా తీసుకోవచ్చు.

- మోహనరావు, యలమంచిలి వ్యవసాయాధికారి

నేడు తిమ్మరాజుపేటలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో గ్యాంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో గోక అనిల్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం ఉదయం మెడికోవార్ హాస్పిటల్ వారి సౌజన్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జగ్గారావు మిత్రమండలి ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైనిక్, కార్డియా సమస్యలు ఎదుర్కొంటున్న రోగులకు పరీక్షలు చేయబడతాయని పేర్కొన్నారు. బీపీ, షుగర్, ఈసీజీ, పాప్స్ మీర్ కాన్సర్ టెస్ట్ చేయబడుతుందని వెల్లడించారు. గోక సంజన జన్మదిన సందర్భంగా రోటరీ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి 50శాతం రాయితీతో కంటి అద్దాలు అందజేయబడతాయని పేర్కొన్నారు. న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ వారిచే రక్త సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో వేచలం విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వేచలం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపించారు. ఈ నెల 21 నుండి 23 తేదీ వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ స్టేట్ మీట్‌లో అండర్ -14 బాలికల లాంగ్ జంప్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న బి.చైతన్య బ్రాంజ్ మెడల్ (తృతీయ స్థానం), అండర్ -18 బాలికల లాంగ్ జంప్ విభాగంలో రెడ్డి భారతి సిల్వర్ మెడల్ (ద్వితీయ స్థానం) సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను, శిక్షణ ఇచ్చిన పిడి ఆర్.తమ్మునాయుడ్ని వేచలం సర్పంచ్ నాగిరెడ్డి శరారినాయుడు, పెద్దలు, యువకులు, ప్రధానోపాధ్యాయులు దేవుపల్లి నరసింహమూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

మెడల్స్ చూపుతున్న విద్యార్థులు

ఉమ్మడి జిల్లా త్రోబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి పాఠశాల విద్యార్థుల త్రో బాల్ పోటీలు మండలంలోని హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రారంభమయ్యాయి. వీటిని ఎంపిపి కోన సంధ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలలో రాణిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని తెలిపారు. చదువుతోపాటు క్రీడలపైనా దృష్టి సారించాలన్నారు. పిల్లలు ఆటలు ఆడే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హరిపాలెం సర్పంచ్ మారిశెట్టి లక్ష్మికాంతం సూర్యనారాయణ, వైసిపి సీనియర్ నాయకుడు కోన లచ్చన్న నాయుడు, అచ్చుతాపురం సర్పంచ్ కె విమల నాయుడు, చౌడపల్లి ఎంపీటీసీ సభ్యుడు లాలం శ్రీనివాస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవి, ఫిజికల్ డైరెక్టర్ ధర్మిరెడ్డి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి కోన సంధ్య

వికలాంగులను ఆదుకునేందుకు ప్రభుత్వ కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి : వికలాంగులను ఆదుకునేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చస్తుందని మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు, సహాయక పరికరాల ఉచిత పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన గుర్తింపు శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. వికలాంగులకు మంచినీళ్లు, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం వసతి, టెంట్లను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్‌డి ధర్మారావు, ఎసిడిపిఓ, మండల కోఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

29న దేవరాపల్లిలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-దేవరాపల్లి

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈనెల 29న దేవరాపల్లిలో నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి వి.రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లాలోని 32 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులంతా హాజరవుతారని, మండల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం ఆయన దేవరాపల్లిలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమం మాదిరిగానే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం రెండు గంటలకు ముగుస్తుందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతలు స్వీకరించడానికి 12 కౌంటర్లతో పాటు రెండు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో తహశీల్దారు ఎం లక్ష్మి, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి సంతోష్ నళిని తదితరులు పాల్గొన్నారు.

30లోగా అక్రిడిటేషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో అర్హులైన టీవీ, పత్రిక విలేకరులు ఈనెల 30వ తేదీలోగా అక్రిడిటేషన్ పొందుటకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.ఇంద్రావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవోఎమ్ఎస్ నెంబర్ 38 ప్రకారం అవసరమైన అన్ని డాక్యుమెంట్లను సమాచార శాఖ వెబ్‌సైట్‌లో ఈనెల 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు.

ఇళ్ల వద్ద పశుమాంసం అమ్మకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - యలమంచిలి : పశుమాంసాన్ని ఇళ్లవద్దకు తెచ్చి ఎండబెట్టి, విక్రయాలు చేయొద్దంటూ ధర్మవరం వీధి మాదిగపేట వాసులు నిర్ణయం తీసుకోగా, దాన్ని బేఖాతరు చేస్తూ మంగళవారం కొందరు మాదిగపేటకు చెందన వ్యక్తులు ఇళ్లవద్ద మాంసం ఎండబెట్టి అమ్ముతున్నారంటూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆరోగ్యకరమైన పశుమాంసం ఎవరు తిన్నా అభ్యంతరం లేదని, అయితే జబ్బుపడిన, ముసలి పశువుల్ని నిబంధనలకు విరుద్ధంగా వధించి వాటి మాంసం విక్రయించడం సరికాదంటూ ఇటీవల ధర్మవరం వీధి మాదిగపేటలో అభ్యంతరాలు వ్యక్తమైనపుడు మున్సిపల్ అధికారులు వెళ్లి నచ్చజెప్పి సమస్య పరిష్కరించారు. పశు మాంసాన్ని కబేళాలో వధించి అక్కడ నిర్మించిన షాపుల్లోనే విక్రయించాలని నిబంధన విధించారు. మంగళవారం నాటి ఫిర్యాదు విషయమై మున్సిపల్ అధికార్లను వివరణ కోరగా.. మాంసాన్ని ఇళ్లకు తెచ్చి విక్రయించడం, ఎండబెట్టి ప్రోసెస్ చేయడం నిబంధనలకు వ్యతిరేకమని శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు చెప్పారు. పశుమాంస విక్రయదారులంతా నిబంధనలు పాటించాలని, లేకుంటే పశుమాంస దుకాణాలను మూసివేస్తామని హెచ్చరించారు.

ఓటర్ జాబితా తయారీకి మండల స్థాయి సమావేశాల ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - యలమంచిలి : ఓటరు లిస్టల తయారీకి మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని తహశీల్దారు రాణి అమ్మాజీకి తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు ఆదిమూర్తి, ఎ.రమణబాబు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ గతంలో మండల స్థాయి రాజకీయ పార్టీలతో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల గురించి సమావేశాలు ఏర్పాటు చేసేవారని, ఇప్పుడు నియోజకవర్గ స్థాయి సమావేశం అచ్యుతాపురంలో మాత్రమే ఏర్పాటు చేయడం తగదని పేర్కొన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం, అధికార్లు చెబుతున్నా, ప్రస్తుత ఓటరు లిస్టులు గమనిస్తే తప్పుల తడకగా ఉన్నాయన్నారు. చనిపోయిన, వలసపోయిన వారి పేర్లు ఓటరు జాబితాల నుండి తొలగించడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. అక్టోబరు 17 తేదీ నాటికి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించినప్పుడు అన్ని రాజకీయ పార్టీలకు వాటిని అందించాలని కోరారు.

వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

స్కూలు గేమ్స్‌కు నిధులు విదల్చని ప్రభుత్వం

- ఫెడరేషన్ కన్వీనర్లు, కార్యదర్శుల జేబుల్లోంచి ఖర్చులు
- భోజనాలు మిడ్‌డే మీల్స్ ఖాతాల్లోకి..
- సొంతంగానే విద్యార్థుల దారి ఖర్చులు

ప్రజాశక్తి - యలమంచిలి

గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభ వెలికి తీసే లక్ష్యంతో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) ఏర్పడింది. ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలి. ప్రభుత్వం రెండేళ్లకోసారి ఎంపిక చేయబడ్డ జిల్లా కార్యదర్శుల పర్యవేక్షణలో వీటిని నిర్వహిస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ఉద్యోగ నియామకాల్లో 2 శాతం రిజర్వేషన్ కూడా కల్పిస్తారు. లక్ష్యం గొప్పదైనా ప్రభుత్వం నిధులు విదల్చకపోవడంతో నిర్వహణ భారమైందని అండర్ 14, 17, 19 క్రీడాకారుల కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు. 2019 వరకు మండల స్థాయి పోటీలకు రూ.30 వేలు, నియోజకవర్గ పోటీలకు రూ.50వేలు జిల్లాస్థాయి పోటీలకు రూ.1.20లక్షలు కేటాయించేవారని ఫెడరేషన్ కార్యదర్శులు చెబుతున్నారు. ప్రస్తుతం మండల, నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న స్కూలు గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు, కన్వీనర్లను ఖర్చుల గురించి ప్రశ్నిస్తే పెదవి విప్పడానికి భయపడుతున్నారు.

స్కూలు గేమ్స్‌ను ప్రారంభించిన ఎంపిపి గోవిందరావు (ఫైల్ ఫొటో)

గతంలో ఇచ్చేవారని, ఇప్పుడు మాత్రం దయాదాక్షిణ్యాలమీద ఆధారపడాల్సి వస్తోందంటున్నారు. క్రీడాకారులకు కోడ్ ప్రకారం ప్రత్యేక దుస్తులు ఇవ్వాల్సి ఉన్నా సాధారణ దుస్తులతోనే పోటీకి దిగుతున్నారు.

యలమంచిలి మున్సిపాలిటీలోని కొత్తపేట ప్రభుత్వ హైస్కూల్లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు జరిగాయి. ఇక్కడ జరిగిన స్కూలు గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, యలమంచిలి రూరల్ మండలాలకు చెందన సుమారు 300 మందికి పైగా విద్యార్థులు వచ్చారు. వారికి దుస్తులు మాట అటుంచి పరిశుభ్రమైన మంచినీటికి సైతం వ్యాయామ ఉపాధ్యాయులే భరించాల్సిన దుస్థితి ఏర్పడిందని విచారం వ్యక్తం చేస్తున్నారు. క్రీడాకారుల రవాణకు సైతం ఎవరివి వారే భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్న భోజనం మాత్రం 'మిడ్‌డే మీల్స్'లో నుండి ఏర్పాటు చేశారు. పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలయ్యే ఖర్చులకు కూడా ఉపాధ్యాయులు జేబులు తడుముకోవలసి వచ్చింది. క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలను ప్రోత్సహించే పతకాలు కూడా నిధుల లేమితో ఇవ్వడం మానేశారని పేరు చెప్పడానికి కూడా ఇష్టపడని వ్యాయామ ఉపాధ్యాయులు వాపోయారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్ఒ, ఎంపిపి తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని మామిడిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష పైలట్ ప్రాజెక్టును మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిపుణులైన వైద్య బృందం గ్రామానికి వస్తుందని, అవసరమైన వారికి బయట ఆసుపత్రికి ప్రభుత్వం ద్వారానే పంపించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మెడికల్, అంగన్వాడి స్టాల్స్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ.హేమంత్, ఎంపీడీవో నరసింహారావు ఎంఈఓ, స్పెషలిస్ట్ డాక్టర్లు, సిడిపిఓ సంబంధిత అధికారులు, వైసిపి నాయకులు సేనాపతి హరికృష్ణ, ఎంపీటీసీ బంధం అప్పలనాయుడు, సర్పంచ్ పూడి పరదేశి నాయుడు, మండల కోఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : భీమిలి మండలం జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర స్థాయి నోడల్ ఆఫీసర్ డాక్టర్ మోహనకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఉమావతి, డిఐఒ డాక్టర్ జీవన్‌రాణి, వైద్యులు గోవింద్, మహమ్మద్ కౌశల్, రవీంద్ర నాయక్, బి.శోభారాణి, తాళ్లవలస పిహెచ్‌సి వైద్యాధికారి ఎబి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. 229 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఇందులో 12 మందిని ఉన్నత వైద్యశాలకు తరలించారు. 43 మందికి నేత్ర వైద్య పరీక్షలు, 9 మందికి క్షయ సంబంధిత పరీక్షలు చేశారు. ఎంపిపి దంతులూరి వాసు రాజు, సర్పంచ్ ఎం.సంతోషికుమారి, ఎంపిటిసి సభ్యులు ఎస్.దుర్గాలమ్మ, ఎండిఒ పి.వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ముత్యాలమ్మపాలెంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

గ్రామాన్ని సందర్శించిన ఐద్వా నాయకులు

ప్రజాశక్తి - పరవాడ

మండలంలోని డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే ఆ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐద్వా అనకాపల్లి జిల్లా ఐద్వా అధ్యక్షురాలు పి మాణిక్యం, జిల్లా సహాయ కార్యదర్శులు డిడి.వరలక్ష్మి, ఆర్.లక్ష్మి మంగళవారం ముత్యాలంపాలెం గ్రామంలో పర్యటించారు. జ్వరాలతో బాధపడుతూ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వెంటనే స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు చింతకాయల దేవి, చింతకాయల లక్ష్మి, బంగారమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

టిడిపి క్రియాశీలక కార్యకర్త పివి.రమణ మృతి

ప్రజాశక్తి-అనకాపల్లి : నందమూరి తారకరామారావు అభిమాని, తెలుగుదేశం పార్టీ స్థాపన నాటి నుండి క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తున్న పెంటకోట వెంకటరమణ అలియాస్ ఎమ్మెల్యే రమణ సోమవారం రాత్రి హఠాన్మరణం పొందారు. ఈ సందర్భంగా టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అంత్యక్రియల్లో పాల్గొని ఆయన పార్థివ దేహాన్ని మోశారు. తెలుగుదేశం పార్టీ జెండాను రమణ శరీరంపై వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల జగ్గారావు నాయుడు, బుద్ధ శ్రీనివాసరావు మల్ల గణేష్, చదరం శివ అప్పారావు, సూరిశెట్టి నూక శివ అప్పారావు, పోలమరశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

జగన్ భజన కోసమే శాసనసభ సమావేశాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి భజన కోసమే శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నారని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యులు, మంత్రులు గాలికొదిలేశారని ఆరోపించారు. కేవలం ముఖ్యమంత్రికి భజన చేయడానికి ఈ శీతాకాల సమావేశాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధర లేక వర్షా భావ పరిస్థితులతో రైతాంగం సతమతమవుతుండగా రైతు భరోసా ద్వారా రైతాంగాన్ని మోసగించిన ఘనుడు జగన్ రెడ్డి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అటు రైతాంగం ఇటు కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీలు తమ సమస్యల మీద రోడ్డుకి వస్తుంటే ఎక్కడకక్కడే పోలీసులు చేత అణచివేత చేస్తున్నారని, ప్రజలని భయభ్రాంతులను చెస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ కేకేవిఎ.నారాయణరావు, బోడి వెంకటరావు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, గుడాల సత్యనారాయణ, కుప్పిలి జగన్, అండి బోయిన శేషు, కాయల ప్రసన్నలక్ష్మి, కోట్ని ఉమా, బీశెట్టి హేమ, కూరాకుల భారతి తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నియంత్రణకు కిల్కారి సేవలు

ప్రజాశక్తి -అనకాపల్లి : మాతా శిశు మరణాల నియంత్రణ లక్ష్యంగా కిల్కారి సేవలు అందించడం జరుగుతుందని తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి తెలిపారు. తుమ్మపాల పీహెచ్సీ ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం కిల్కారి సేవలపై ర్యాలీ నిర్వహించారు. వాయిస్ కాల్స్ సేవలతో మాత శిశు ఆరోగ్యానికి భద్రత ఏర్పడుతుందన్నారు. అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికీ స్వచ్ఛమైన తాగునీరు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రతి గ్రామానికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందని మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. మండలంలోని చిన్న సంపత్‌పురంలో ఉన్న సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ప్రాజెక్టు వాటర్ ఎలా శుద్ధి అవుతుందో ప్రతి సెక్షన్‌కి తీసుకువెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి సూరిబాబు మాట్లాడుతూ వాటర్‌లో కలపవలసిన మెటీరియల్స్ తగిన మోతాదులో కలిపి శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఈఈ ఎన్ భారతి, ఏఈలు కె రాహుల్, మహమ్మద్ సయ్యద్, కో ఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, నక్క రమణ, కరణం సత్తిబాబు పాల్గొన్నారు.

సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి

గ్రామాల్లో మూడో విడత రీ సర్వే

-ఆర్‌డిఒ సీతారాం

ప్రజాశక్తి- కోటవురట్ల: మండలంలో జరుగుతున్న భూ సర్వే, అసైన్డ్ భూముల గుర్తింపుపై మంగళవారం నర్సీపట్నం ఆర్డిఓ వెంకటజయరాం ఆరా తీశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.మండల కేంద్రంలో జరుగుతున్న సర్వే పట్ల వివరాలు అడిగి తెలుసుకుని సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు, అదేవిధంగా మండలంలో అసైన్డ్ భూముల గుర్తింపు జాబితా వివరాలు గ్రామ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు, 20 సంవత్సరాలకు ముందు పట్టా పొందిన వ్యవసాయ భూముల లబ్ధిదారుల వివరాలు, 10 సంవత్సరాలు దాటిన ఇళ్ల స్థలాల భూ యజమానులను పరిశీలించి సిద్ధం చేయాలని, అదేవిధంగా అసైన్డ్ భూములు, నివేశన స్థలాలు, లబ్ధిదారుల చేతిలోనే ఉన్నాయా? పట్టాలు పొందిన లబ్ధిదారులు నేటికీ పొజిషన్ లోనే ఉన్నారా? లేక వారి వారసులు ఉన్నారా? లేదా ఇతరుల చేతుల్లోకి వెళ్లాయా, విక్రయాలు జరిగాయా అన్న విషయాలు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా గుర్తించి జాబితా సిద్ధం చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డివిజన్‌లో జరుగుతున్న సమగ్ర రీసర్వే రెండు విడతల్లో 150 గ్రామాలు పూర్తయ్యాయని, 76 గ్రామాలు మూడో విడతలో రీసర్వే పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గతంలో అసైన్డ్ భూములు కేటాయించిన వారికి ప్రభుత్వం యాజమాన్యం హక్కు కల్పిస్తూ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌తో గ్రామాలలో 20 సంవత్సరాల క్రితం పట్టాలు పొందిన వారి జాబితాను మొదటి దశ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కోటవురట్ల మండలం నుండి 2864 రికార్డులు సిద్ధం చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. మండలంలో నాలుగు గ్రామాలు మినహా మిగిలిన గ్రామాల జాబితా సిద్ధం చేశామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రెండవ దశ పరిశీలన విచారణ అనంతరం భూ యజమానుల ల్యాండ్, స్థలాల, వివరాలను ఆయా గ్రామాలలో సచివాలయాల వద్ద ప్రజలందరికీ వాస్తవ వివరాలు తెలిసే విధంగా నోటీసు బోర్డులో ఉంచుతామన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సీతారాం

మాట్లాడుతున్న పశువైద్యాధికారి

పెయ్యలపై జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి -చీడికాడ:ఆడ పెయ్యల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలని ఖండివరం పశువైద్య అధికారి డాక్టర్ గణేశ్వరరావు సూచించారు. మండలంలోని అప్పలరాజుపురం రైతు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో చుక్క వారి కల్లాల వద్ద, రైతులకు"పశువిజ్ఞాన బడి" కార్యక్రమం నిర్వహించారు. గణేశ్వరరావు మాట్లాడుతూ, పుట్టిన వెంటనే మురుపాలు తాగించాలన్నారు. ఆరు నెలల నుండి దానా పెట్టవచ్చునన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ఇచ్చే టిఎంఆర్ పశు దానా, చాప్ కట్టర్ గడ్డి విత్తనాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శాశ్వత భూ హక్కు పత్రాలు అందజేత

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మండలంలోని గురందొర పాలెం గ్రామ సచివాలయం పరిధిలో రైతులకు జగనన్న భూ హక్కు పత్రాలు (పాస్ పుస్తకాలు) అందజేశారు జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా ఇప్పటికే సర్వే పూర్తయిన 680 మంది రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అన్నాజీరావు మాట్లాడుతూ, రీ సర్వే జరిగిన భూముల్లో సరిహద్దు రాళ్లు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంతోనే సాధ్యమవుతుందన్నారు. భూ వివాదాలకు తావు లేకుండా అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో భూముల రీ సర్వే చేసి భూ రక్ష రికార్డులను తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సేనాపతి వెంకటరత్నం, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి, వీఆర్వో రామకృష్ణ పాల్గొన్నారు.

పట్టాలు ఇస్తున్న తహశీల్దార్

మొక్కలు నాటివేత

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం మండలంలో సర్వశుద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలను మెడికల్ ఆఫీసర్ ఎన్.వాసంతి నాటారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలను నాటాలన్నారు. ముఖ్యంగా ఇంటి చుట్టు పక్కల పరిసరాలలో మొక్కలు పెంచడంతో పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందని, మనమందరం ఆరోగ్యంగా ఎక్కువకాలం జీవించే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తంటపరెడ్డి నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ ఎస్.ఎస్.వి.ప్రకాష్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి.లిల్లీ ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిర్బంధంపై నిరసనలు

అనకాపల్లిలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనకాపల్లి:అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధ కాండను వ్యతిరేకిస్తూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అక్రమ అరెస్టులు ఖండించండి, ప్రభుత్వ నిర్బంధ కాండ విడనాడాలని అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సోమవారం విజయవాడలో ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేస్తున్న నాయకులు, అంగన్వాడీ ఉద్యోగులను ఎక్కడకక్కడ అరెస్టులు చేయడం దారుణమన్నారు. సీఐటీయూ, అంగన్వాడీ యూనియన్ నాయకుల ఇళ్ల వద్దకు పోలీసులను పంపి గృహ నిర్బంధాలను చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ దమనకాండ, నిర్బంధ చర్యలు ఆపకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు వి.సత్యవతి, కె.వరలక్ష్మి, ఈ.పార్వతి, సూర్యకళ, కింతలి లక్ష్మి, సరోజిని పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:అంగన్వాడీలపై ప్రభుత్వం అణచివేత, హక్కుల ఉల్లంఘన పై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్లు (ఏఐటీయూసీ) అనుబంధ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నవర మణి, రొంగల సత్య ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ,విజయవాడలో పోలీసులు అత్యుత్సాహంతో మహిళలను కదలనీయకుండా చేయడం దుర్మార్గమన్నారు. మూడు సంవత్సరాలుగా టిఏ, డిఏ బిల్లులు ఇవ్వలేదని, ప్రతినెలా జీతాలు అంద లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చిన్నారి, మంగ, ఎర్రయమ్మ, రాజేశ్వరి, సంఘం జిల్లా అధ్యక్షులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. డికేఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు చిట్ల చలపతి సంఘీభావం తెలిపారు.

విశాఖలో మాట్లాడుతున్న మణి

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

విశాఖ కలెక్టరేట్ : అంగన్‌వాడీలపై ప్రభుత్వ, పోలీసు నిర్బంధకాండ ఆపాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు పి.మణి మాట్లాడుతూ రాష్ట్ర వైసిపి ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు సకాలంలో వేతనాలు, బిల్లులు చెల్లించడం లేదన్నారు. తెలంగాణా కన్నా అదనంగా రూ.వెయ్యి వేతనం పెంచుతామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి మాటతప్పారన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వై.తులసి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శోభారాణి, నాయకులు ఆర్.నాగేశ్వరి, ఎం.వెంకటలక్ష్మి పాల్గొన్నారు. అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని భారత నాస్తిక సమాజం రాష్ట్ర కన్వీనర్ టి.శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో ఖండించారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-రోలుగుంట: మండల కేంద్రంలో ఈ నెల 27న జరగనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ప్రసాదరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలు సమస్యలు పరిష్కారం కొరకు వినతులు అందజేసుకొనుటకు మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకర్, తహశీల్దార్ కె.వరహాలు, డాక్టర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

పిహెచ్‌సి, హాస్టళ్ల సందర్శన

ప్రజాశక్తి-రోలుగుంట:జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివిఎస్ఎన్.రాజు మంగళవారం రోలుగుంట, బుచ్చింపేట పిహెచ్‌సిలతో పాటు రోలుగుంట సాంఘిక సంక్షేమ వసతి గృహంను సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారులతో మాట్లాడారు. హాస్టళ్లలో సరైన మరుగుదొడ్ల సౌకర్యము లేకపోవడం, హాస్టల్ చుట్టుపక్కల డ్రైనేజ్‌తో విద్యార్థులు అనారోగ్యం పాలు అవడానికి ఎక్కువ అవకాశం ఉందని ఆయన తెలిపారు. హాస్టల్ గదుల్లో ఫ్యాన్లు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించామన్నారు. తక్షణమే సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

వైద్యాధికారితో మాట్లాడుతున్న రాజు

ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఉపమాకలో వినోదోత్సవం

ప్రజాశక్తి -నక్కపల్లి :మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది దాతల సహకారంతో ఎంతో ఘనంగా జరిగాయి. ఉత్సవాలు ముగింపు రోజైన మంగళవారం స్వామివారి పసిడి అంగుళీకరణం (బంగారు ఉంగరం) మాయం తంతు కార్యక్రమంలో భాగంగా వినోద ఉత్సవాన్ని అర్చక బృందం నిర్వహించారు. వినోద ఉత్సవంలో భాగంగా ఉంగరం దొంగలించారని పలువురు భక్తులపై అనుమానం వ్యక్తం చేశారు. ఇంతలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు పల్లకిలో స్వామివారి ధరించిన దుస్తుల కింద ఉంగరం ఉందని చెప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ తంతు అంతా వినోద ఉత్సవమని తర్వాత భక్తులు భావించారు. ప్రతి ఏటా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉపమాక క్షేత్రంలో జరిగే వినోద ఉత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తంతు అంతా కళ్ళకు కట్టినట్లు ఉపమాక మాడవీధులలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు అర్చకులు ఘనంగా నిర్వహించారు.

ఇంటర్వ్యూ చేస్తున్న అదికారులు

వాలంటీర్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి- కోటవురట్ల:మండలంలో పాములవాక 1, అన్నవరం 1 గ్రామాలకు సంబంధించి గ్రామ వాలంటీర్ నియామకానికి ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చైతన్యపూరితం.. ఉక్కు రక్షణ యాత్ర

-ఏడో రోజూ జననీరాజనం

-అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో ఎక్కడికక్కడ సాదర స్వాగతం

-స్టీల్‌ప్లాంట్ పరిరక్షణతోనే ఉత్తరాంధ్ర ప్రగతి

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, తదితరులు

సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 20న విశాఖలో ప్రారంభమైన ఉక్కు రక్షణ బైకు యాత్ర మంగళవారం అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో ప్రజలను చైతన్యపరుస్తూ సాగింది. అల్లూరి జిల్లాలోని పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల, చింతపల్లి మండలాల్లో, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, పాయకరావుపేట మండలాల్లో ఏడో రోజు ఈ యాత్ర కొనసాగగా ప్రజలు అడుగడుగునా సాదర స్వాగతం పలికారు. యాత్రా బృందానికి కుంకుమ దిద్ది, హారతులిచ్చి.. తామూ ఉక్కు పోరాటంలో భాగస్వాములవుతాయని ప్రతినబూనారు. ఆయా చోట్ల జరిగిన సభల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, ఇతర నాయకులు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, విలేకరుల బృందం

బలమైన ప్రజా పోరాటాలతో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్, రైల్వే, ఎల్‌ఐసి ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెడుతున్న మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించాలన్నారు. స్టీల్‌ప్లాంటు పరిరక్షణకు సిపిఎం చేపట్టిన బైక్ యాత్ర మంగళవారం సాయంత్రం పాయకరావుపేట చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లోకనాథం మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మాట్లాడకుండా మోడీకి ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. విశాఖ ఉక్కు సాధన కోసం నాడు సిపిఎం పాయకరావుపేట ఎమ్మెల్యే మండే పిచ్చయ్య రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పిచ్చయ్య ఉద్యమ స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు ఎమ్మెల్యేలు,

గీతాలు ఆలపిస్తున్న కళాకారులు

నర్సీపట్నంలో మాట్లాడుతున్న లోకనాథం

ఎంపీలు నిలిచి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ పరిశ్రమలను అమ్మకానికి పెట్టి, అదానీ, అంబానీ ఆస్తులను పెంచుతున్నారని అన్నారు. లక్ష మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోలేకపోతే ఉత్తరాంధ్రకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రయివేటు పరిశ్రమలకు సొంత గనులు కేటాయిస్తున్న మోడీ ప్రభుత్వం, స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. మండల పెన్షనర్ల సంఘం నాయకులు వెంకటరమణ, డాక్టర్ గణపతి, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ప్రాణ త్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని పోరాటాలతో అడ్డుకోవాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలు తప్ప ఏ రాజకీయ పార్టీ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మాట్లాడ్డంలేదని అన్నారు. ఈ సభలో సిపిఎం నాయకులు జగన్, రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, పద్మ, శ్రీను, రాము, బత్తిన నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : కృష్ణ బజార్ వద్ద జరిగిన సభలో యాత్ర రథసారథి కె.లోకనాథం మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు అప్పలనర్స, బి.జగన్, ఆర్.శంకరరావు, అడిగర్ల రాజు, అల్లు రాజు, సాపిరెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి చిరంజీవి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.త్రిమూర్తులు రెడ్డి, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

చింతపల్లి : స్థానికంగా జరిగిన బైకు యాత్రలో నాయకులు మాట్లాడుతూ గిరిజన చట్టాలను ఎలా తుంగలో తొక్కుతున్నారో వివరించారు. ఆదివాసీలకు నష్టం చేకూర్చేలా హైడ్రో పవర్ ప్రాజెక్టులను తీసుకొస్తున్నారన్నారు. డిగ్రీ కాలేజ్ నుంచి యాత్ర ఉత్తేజపూరితంగా సాగింది. అనంతరం పాత బస్‌స్టాండ్ ఆవరణలో ఉన్న అల్లూరి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్, మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్. జికె.విధి మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు. కొయ్యూరు మండల నాయకులు వై.అప్పలనాయుడు పాల్గొన్నారు. అనంతరం యాత్ర కొయ్యూరు మండలం తురుబడిగడ్డ మీదుగా నర్సీపట్నంలోకి ప్రవేశించింది.

మన్యంలో ఉవ్వెత్తున సాగిన యాత్ర

పాడేరు : ఉక్కు రక్షణ బైక్ యాత్ర అల్లూరి జిల్లాలో సోమ, మంగళవారాల్లో ఉవ్వెత్తున సాగింది. అనంతగిరి నుంచి చింతపల్లి మండలం వరకు ఏడు మండల కేంద్రాల మీదుగా సాగిన ఈ ఉక్కు రక్షణ యాత్రకు విద్యార్థి, కార్మికలోకం, సిపిఎం, గిరిజన సంఘాలు ఘన స్వాగతం పలికాయి. తమ ద్విచక్ర వాహనాలతో యువత కదిలిరావడంతో మన్యంలో ఉక్కు నూతనోత్తేజం కనిపించింది. మంగళవారం ఉదయం అరకులో ప్రారంభమైన ఈ యాత్ర మండల కేంద్రాల మీదుగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరుకు 10 గంటలకు చేరింది. సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్సతోపాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్, ఎల్.సుందరరావు, పాలికి లక్కు, ఐద్వా నాయకులు హైమావతి తదితరులు యాత్రలో భాగస్వాములయ్యారు. ఐటిడిఎ, ఆర్‌టిసి కాంప్లెక్స్ జంక్షన్‌లో ప్రజానాట్య మండలి కళాకారులు ఉక్కు పరిరక్షణకు ఉద్యమించాలని ప్రజలను చైతన్య పరుస్తూ పలు గీతాలు ఆలపించారు. అవి ఉత్తేజపరిచాయి. పాడేరు పురవీధుల్లో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సుంద్రు పుట్టు మెయిన్ రోడ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ సాగింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపాలని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని పెద్ద పెట్టున యాత్ర ఆద్యంతం నినదించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న స్వాతంత్ర సమర యోధులు అల్లూరి సీతారామరాజు, గంటం దొర, అంబేద్కర్ విగ్రహాలకు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జి.మాడుగుల, చింతపల్లి మండల కేంద్రాల మీదుగా లంబసింగి, డౌనూరు వరకు ఉక్కు రక్షణ యాత్రను కొనసాగించారు. పాడేరులో జరిగిన సభలో లోకనాథం, అప్పలనర్స మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ట్రైబల్ అడ్వైజరీ కమిటీతో సంబంధం లేదని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నించారని, చట్టాల గురించి ఆమె తెలుసుకోవాలని, గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారించాలని హితవు పలికారు. అక్టోబర్ 5న ఉక్కునగరంలో జరిగే ఉక్కు రక్షణ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్నయ్య పడాల్, ధర్మన్న పడాల్, పొద్దు బాలదేవ్, హైమావతి, పాలికి లక్కు, సుందరరావు, ప్రభుదాస్, పి.చిన్నారావు, వంతల దాసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ నరేష్

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: సాంకేతిక పరిజ్ఞానం అందు పుచ్చుకుని విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా విద్యను అందించాలని ఎంఈఓ కే.నరేష్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్‌ఎమ్ రాణీలలిత ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు పాఠశాల సముదాయ తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి శ్రవణ భాషణ పఠన లేఖనాదులపై దృష్టిసారించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్, టరల్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలన్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్‌గా కె.సత్తిబాబు, రామకృష్ణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, టి.వి.రమణ, నక్కపల్లి, రాయవరం, పాయకరావు పేట మండలాల భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -రావికమతం: ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి సూర్యకుమారి తెలిపారు. మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత శిబిరంలో రావికమంతం పిహెచ్‌సి వైద్యులు దుర్గాప్రసాద్ 64 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాంని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టారన్నారు. ఇళ్ల వద్ద మంచం పైనే ఉన్న రోగులకు సైతం వైద్య పరీక్ష లు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ , ఎఎన్‌ఎం వరలక్ష్మి, ఆశ రాము , నూకరత్నం, మహేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రస్తుతం విష జ్వరాలతో అల్లాడుతున్నారని, తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో పర్యటించి విషజ్వరాలతో బాధపడుతున్న వారిని పరామర్శించి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ,గ్రామాల్లో ముఖ్యంగా డెంగీ, టైపాయిడ్ వంటి జ్వరాలతో బాధ పడుతున్నారన్నారు. నాతవరం మండలంలోని వెదురుపల్లి, గుమ్ముడు గొండ, సరుగుడు తదితర గ్రామాల్లో జ్వర బాధితులు అధికంగా ఉన్నారన్నారు. దీనిపై వైద్యశాఖ అధికారులు స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు వేగిశెట్టి శ్రీను, మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

లోసింగి గిరిజనుల నిరసన

ప్రజాశక్తి-రోలుగుంట: జగనన్న లేఅవుట్లకు పట్టాలు ఇచ్చారు కానీ రోడ్డు సౌకర్యం కల్పించలేదంటూ మంగళవారం రోలుగుంట మండలం కొండశిఖర లోసింగి పివిటిజి ఆదివాసీ గ్రామస్థులు పట్టాలు చూపిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ, రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండశిఖర లోసింగి రెవిన్యూ గ్రామంలో పిత్రిగడ్డ, పెద్దగరువు, పాతలోసింగి, కొత్తలోసింగి గ్రామాల్లో 250 మంది జనాభా నివసిస్తున్నారన్నారు. వీరికి నవరత్నాల్లో పథకంలో భాగంగా లోసింగి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 18.19లో ఏ1-13 భూమిని జగనన్న కాలనీ నిర్మాణం కోసం 2020 సంవత్సరంలో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం భూమి కొనుగోలు చేసిందన్నారు. పివిటిజి గిరిజనులకు జగనన్న కాలనీ నిర్మాణం చేయడం కోసం వైబి.పట్టణం నుండి లోసింగి గ్రామం మూడు కిలో మీటర్ల కొండ శిఖరం గ్రామమని, ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక నేటికీ రెండు సంవత్సరాలు అవుతున్నా జగనన్న కాలనీ నిర్మాణం చేపట్ట లేదన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తే ఇల్లు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తక్షణమే రోడ్డు సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మండల ప్రజా పరిషత్ నుండి రావికమతం, రోలుగుంట మండలాల నుండి 10 లక్షల రూపాయలు ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేశారని, దీంతో రోడ్డు నిర్మాణం చేశారన్నారు. 108 వాహనంతో పాటు ఇతర భారీ వాహనాలు కొండమీదకి వెళ్ళడానికి వీలుపడ లేదన్నారు. బైకులు మాత్రమే రావటానికి పోవడానికి జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం అదనంగా నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణం చేయాలన్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లేదని, దీంతో పిల్లలు చదువుకోడానికి బడి కూడా లేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ గ్రామాన్ని సందర్శించి సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెమ్మెలి సత్తిబాబు, కిలో నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు చూపుతూ నిరసన చేపడుతున్న ఆదివాసీలు